శ్రీమత్.

అభినవసరస్వతి.

:(o):

[ఇది మాసమున కొకసారి ప్రచురింపఁబడును.]

సంపు 2	జానపాడు. సాధారణ సం॥ మార్గశీర్ష మాసము.	సంచి 12

నర్సారావుపేట వృత్తాంతములు.

ఈపురికంసాలులు సమాజమొకటియేర్పఱచికొని వ్యవహరించుచుండుట ప్రథమసంపుటముననే తెలుపఁబడియుండె. ఈసమాజమునఁ బ్రవేశించినవారలొక కరారునామా వ్రాసికొని యీసమాజపుఖర్చులకుఁ బదుగురునుజందాలు వేసికొని యాధనమొకరి వద్దనుంచుచునచ్చిరి. ఈగ్రామమున "మీనాసాయ" బను నొకశూద్రుఁడు కంసాలిపనివగైరాలు నేర్చితఱుచుగా వారి దుకాణములలోఁబనిఁ జేసికొనుచుండును. మఱియు, భీమలింగస్వామి యాలయములోఁ బ్రతి శుక్రవారమునుబౌరులుశుక్రవారపుఁబూజలు సేయుచుందురు. కంసాలులు కూడ బ్రాహ్మణులచే నీపూజలు చేయించుచుండెడివారు. సమాజమేర్పడినతర్వాతవీరుమీటింగులారంభించి యందు మొదటిమీటింగునకు మీనాసాయబును నెవ్వరునుదమకులపుఁబనిలోకి రానీయవద్దనియు 2వ మీటింగునకు భీమలింగస్వామియాలయమునందమకు మర్యాదలు సరిగాజరుగుటలేదను కారణముతో శుక్రవారపూజలు చేయించవద్దనియు 3వ మీటింగునకిట్టి యమర్యాదలకుఁ గారణము బ్రాహ్మణులేకావున వారికి మంగళసూత్రములు చేయవద్దనియుఁ దీర్మానించుకొనిరి. పిదప శ్రీరామనవమిని నేటేటనగుసీతాకళ్యాణము

నకు మంగళసూత్రములు చేయక బిగించిరి. అందుపై మీనాసాయబు ద్వారా తత్కల్యాణము నిర్విఘ్నముగా నెరవేరెను. పిదపఁ గొన్నిదినములకు మేళ్ళచెర్వు శాస్త్రిల వివాహమునఁ గణపవరపుఁ గంసాలిఁ చోడా సుబ్రహ్మణ్యము మంగళసూత్రములు చేసియిచ్చెను. అందుమీద నేయాతని నాఁపల్లి పాపయ్య కొట్టుటయు నాతఁడు చార్జి బెట్టుటయు లోనుగాఁగల కార్యములు జరిగినవి. తరువాత వైశాఖశుక్ల పూర్ణిమకై నభిమలింగస్వామి కల్యాణోత్సవమునకు బ్రాహ్మణుల దాఁడికి భయపడి గిన్నెల వీరబ్రహ్మయ్య మంగళసూత్రములు జేయఁగా నాతని దుర్భాషలాడిరి. అందుమీఁద నతనికిఁ గోపము పెఱిఁగి కొందఱి ప్రోత్సాహముచే సమాజమును డితనను దొలఁగింపవలసినదని రిజిష్టరునోటీసు నఘుశాల సమాజమువారికింబంపెను. ఆతండీయూరువచ్చి 20 సంవత్సరములైనను దనయింటి శుభాశుభములకు నీయూరి కంసాలుల నెవరి నింబిలుచుట లేదు తాను వారియిండ్లకుఁబోవుట లేదు. ఈప్రకారము సమీప గ్రామవాసులగు స్వకులజులఁ బిలిచికొని తనకార్యములు గడపికొనుటఁజూచి యీతఁడు మనకుఁజిక్కక యున్నవాఁడు. కావున నిబ్బందిపఱచవలెనని సమయమునకు వేచియుండిరి. వీరలిట్టిలున్నవారై యతని నేమేమి చేసిరో సరిగా వినుఁడు, భార్య యాసన్నప్రసవ కాఁబుట్టింటికిఁ దోడ్కొనిపోయి ప్రసవించినమీఁద బారసాలకుఁ దనపినతండ్రియైన గిన్నెల సుబ్బన్నకుఁ గబురంపఁగాఁ బోకుండఁ జేసిరి. అయినను గార్యముచక్కఁగా జరపికొని భార్యాపుత్రుల వెంబడించికొని వచ్చుసరికి సుబ్బన్నయుఁ గులభ్రష్టురాలైన యాతని కూఁతురు కానమ్మయు బ్రహ్మయ్య యింటిలోఁ గూర్చొని లోపలఁ బ్రవేశించకుండ గవాటబంధముం జేసికొనిరి. ఎంతయో ద్రవ్యము ఖర్చుపెట్టి మేడసైతము వేసికొనిన యా బ్రహ్మయకుఁ బాపము స్వాతంత్ర్యము తప్పి పుత్ర

కళత్ర సహితముగా నేస్సుచు వాకిటఁ బడియుండవలసి వచ్చె, పె
ద్దమనుష్యులువచ్చి తలుపుతీయుమని చెప్పినను దీయరైరి పిల్లవాని
కిఁ జమూరువగ్గరాలును బెద్దవారి కన్నమునీళ్ళును లేక ద్వారము
సందేపడియుండ రాత్రి 2 గంటలకుఁ బదుగురుం జెప్పినమీఁద నె
ట్లోతలుపుతీసి లోనికిరానిచ్చిరి. ఈప్రకారమింటఁ బ్రవేశించి సుఖం
బుండమరికొన్నాళ్ళకీతఁడు బాగుపడెనని యోర్వలేమిని సుబ్బన్నయే
తనసంరక్షణనిమిత్తమాతని కాయిల్లు దఖల్ పత్రి చెసెనియు సంర
క్షణసరిగాజరుగుటలేదనియు నేదోయొకపన్నుగడపన్ని కులభ్రష్టయ
గుకామమ్మ కాయిల్లుదఖల్ పత్రికించుటకై యొకస్టాంపువ్రాసి రిజె
ష్టరాఫీసులోదాఖల్ చేయింప న్యాయమువిమర్శించికాగ చేయవీలు
లేదని సబుకోర్టువారు హాయిదావిధించిరి. అంతటఁగామమ్మ బ్రహ్మ
య్యయింటికివచ్చి బహుదుర్భాషలాడుచుఁ బోయిపెట్టెదనని యా
ర్భాటముఁ జేయఁగానతఁడు భయపడి క్రిమినల్ కోర్టుకు రిపోర్టుచేయు
టయు నందుపైఁ బోలీసువారువచ్చి యామెను వెళ్ళఁగొట్టిరి. అంతట
బెద్దమనుష్యులువచ్చి బ్రహ్మయ్యవలన నామెకు40 రూపాయలిప్పిం
చి సుబ్బన్నయావజ్జీవ ముపచారము చేయులాగు తీర్మానించి రిజెష్ట
రాఫీసులోని యాకాకితమును బ్రహ్మయ్యకిప్పించిరి. అక్కడికిని గం
సాలులగసిదీరక బ్రహ్మయ్యకు నేదియోమిషచే ధనవ్యయమొనరించు
చు నవమానకరములగు ప్రసంగములు జరుపుచుఁ దనివిసనక యితని చేఁ
బోషింపఁబడెడిసుబ్బన్న కులభ్రష్టురాలైనకూఁతురింటఁ గూడఁదిను
చు నిచటఁగలుపుచున్నాఁడని బ్రహ్మయ్యను బహిష్కరించి ప్రాయ
శ్చిత్తాంశులకుగాను గొంతధనవ్యయముఁ జేయింప యోజించిరికాని
యంతలోని యాతఁడువారియాశయమెఱింగి సుబ్బన్నకు 150రూపా
యలిచ్చి నీయిష్టమువచ్చినచోటఁబోయి యుండుమని చెప్పెను. అం
తసదరుసుబ్బన్న భ్రష్టయగుకామమ్మవద్దనే యుండసాఁగె, కంసాలుల
మర్యాద లెటులున్నవో కనిపెట్టుఁడు. ఈసంవత్సరము బ్రహ్మయ్య
తల్లిసచ్చి కులస్థుల శవవాహకత్వమునకుఁ బిలువ నీవు కులముతోఁ బ

నిలేదనిరి జష్టరునోటీసిచ్చితిమి కాన మేము రామని చెప్పుటయు సంగ పై సమీపస్థుల కుస్వకులజులబిలిపించికొని కాలాతిక్రమమైనను నాఁటిపని ముగించి క్రమముగా నపరక్రియలుఁగూనత్తు జరుపుకొనెను, అప్పుడు కోపముతో నోటీసంపినందుకు క్షమింపవేఁడి యిఁక మీయాజ్ఞ మీఁరక యుందునని యాతఁ డెంతవిధేయుఁడై నను బ్రసన్నులుగారైరి, అప్పటికిని నతనికి వారిమీఁది తీపి వదలక క్రొత్తఁగా వేదము వెళ్ళఁజదివి యపరకర్మలకుసిద్ధమైన చోడాకోటయ్యనే కర్మఁ జేయింపఁబిలువ నతఁడు తనపౌరుషీయత్వము స్థిరపఱచికొన రాననుటయు బ్రాహ్మణుల నేపిలిచి నందినివేసి పారలౌకిక క్రియలు చక్కఁగా జరిపికొనెను. కర్మ జరుగకుండఁగూడఁ జేయవలెనని వచ్చినబత్తుల వెళ్ళఁగొట్టఁ బ్రయత్నించిరి కాని యెట్టకేలకు బ్రహ్మయ్య బ్రాహ్మణయాజ్ఞికముతోఁ గర్మ శ్లాఘ్యముగా నేచేసె. అంతనతఁడు వశ్యుఁడు కాఁడని మెల్లఁగా నందఱుం గలసి మాయమాటల చేమరల సమాజమునకులాగి మీరు చెప్పినట్లు నర్తింతునని యాతనినుండి యుత్తరముఁ దీసికొని వెనుక సమాజమునుండి వెళ్ళిపోయినందుకుఁగా రు 10లు జరిమానా పుచ్చుకొనిరి. వీరందఱుఁ జోడాకోటయ్యనే పురోహితునిగ నేర్పఱచికొనుటయు నందుఁ బూసపాటి సుబ్బయ్యయును మచ్చా నాగలింగమును నిమ్మగడ్డ రత్నమును బూర్వాచారమే యనుసరింతుమని తిరుఁగఁబడ మరల వారిపై కిదండెత్తిరి. బ్రహ్మయ్య చిక్కులన్నియు నివర్తిమైన పిదప వారిలో మరల నేలగలియవలెనో తెలియదు. ఇన్ని శ్రమలుపడియు మరలఁ జోడాకోటయ్య బానమరఁ దినక్కై రాలను దనకుకాణములోకిఁ జేర్చుచున్నాఁడు, ఇంటిలోఁదిని యింటివాసాలు లెక్కవెట్టెడి యీజాతిరీతి తెలిసియుఁదనకు వారినుండియైన యవమానములు చాలక మరలవారిలో దూరుట "గుఱ్ఱము గాడిద సమాన"మని యనిపించికొనుటకే కాని వేఱుకాదు. మరల నెవ్వియో చిక్కులు పెట్టి చెడఁగొట్టుటకే యనిగ్రహింపఁడాయె, కొలదిదినములలోనది యాతనికే తెలియుఁగాక.

ఇట్లు, మేళ్ళచెరువు రామకృష్ణ జోశ్యులు.

"కాని కవిరాజ విరాజితము తోటకము మొదలగు వృత్తములనక్కడక్కడఁ జెప్పఁదప్పినదికాదు"

ఈవాక్యము మున్నువిమర్శించిన "సంసర్గభపద్యాష్టములోనిది, ఏయేనూత్న వృత్తములు చెప్పెనో యెన్నియపూర్వవృత్తములు చెప్పెనో పరిశీలితముగాక ఇందు 74 వ పద్య మేకారణముననోలేదు, దానింబట్టి 99 పద్యములున్నవి. అందు 6,24, 40, 41, 46, 76, 78, 85, 96 నెంబర్లు గ్రోసివేసినచోఁ గందగీతాది సామాన్యపద్యములు తప్పనూతనముల పద్యములులేవు. పైనిజూపిన తొమ్మిదియైనను నొకకవిరాజవిరాజితమును రెండుతోటకములును నొకయుత్సాహయును నైదుమత్తకోకిలలును నైయున్నవి. ఇందుఁదోటకముతప్పఁ దక్కినయుత్సాహాదుల నెల్లరును నెఱిఁగినదియే కానఁదోటకముగూడఁ దెలిసియున్నదియో కాదో యనుసందియముండిన నదిమాత్రముదాహరింపఁబడుచున్నది.

(40 రిజల్టువచ్చినదని వినినబాలునిమనస్సు)

తోటకము.

వచ్చెరిజల్టను వార్తనువిన్నన్ । హెచ్చగుమోదమదెంతయుమాస్టర్,
మెచ్చినవానికిమిక్కిలిలోటుం । దెచ్చినవానికిదీనతగల్గున్ ॥

ఇక్కడి కీవృత్తముగూడఁ బేరు గొప్పయు నూఱుదిబ్బయుఁగాఁ దేలినదికదా! అట్టిచో నీపృథానిట్టూర్పు లెందులకో! ఇదియిటులుండ నీతోటకవృత్త మప్పకవీయమున చెప్పబడలేదు. అందుఁ దామరసవృత్తమను నామాంతరముగల తోటకవృత్తమొకటికలదుగానియది గతిచే దీనికి సరిపడినను నీగణములు కలదికాదు. కావుననీవృత్తము గూడ నూతనసృష్టియని యూహింపనయ్యెడిని. అగుఁగాక యదియంత విచార్యము గాదు. ఇంతకును దేలినసార మందుఁగఠినవృత్తములు లేనేలేవని విస్పష్టము. కఠినవృత్తములుగలయవధానములుకొన్నిగలవు. అవియచ్చుపడియేయున్నవి వానింజూచిన వారికిదియెట్టిదిగాఁగన్పట్టునో మేము వ్రాయనక్కఱలేదు ఇందుశతసంఖ్య యంకెదాఁటుచేఁబూర్తిగావింపఁబడినదని తెల్పియేయున్నారముగాన దానింబట్టి యియ్యది" అత్యద్భుతైకోనశతావధానబిరుదమునందుచున్నది మఱియునియ్యెడఁ బ్రహ్లాదవంశపీఠికలో నిందొకకవి తనమొదటికవిత్వమని వ్రాసికొన్న "కం॥ శ్రీరామా! నవుఁ బ్రోవర । శ్రీరా! నను

భోగావేశ దేవేంద్రసుతా!" అను సందపూర్వార్థమును జెప్పినచో "సందపూర్వార్థోత్తరార్థద్యుత్తైకోన శతావధాన" మనుమహాబిరుదుకూడ దీనికిఁ దటస్థించుచున్నది, మఱియును విచారించిచూచినచో "కందగీతాదికలాజ పిష్టప్రాయపద్య ప్రచుర కందపూర్వార్థోత్తరార్థద్యుత్తైకోన శతావధాన" మనికూడ దీనిని వాడవచ్చును. సాయంకాలపునీడవలె నీబిరుదనామ మెంతపొడుగేని యెదుగఁగలదు గాని ప్రకృతమింతతోఁ గుంచింపఁబడుఁగాక, ఓశతావధానమా! నేఁటికాలమునకు నీకు లేనిపోనియీదుష్పులఁగదు పేర్లు ధరియింపవలసివచ్చినదా! చక్కనినీ నామమునకెన్నిపాట్లు తటస్థించినవి

చ॥ వరజరికొండధర్ముఁడును బండితమాన్యుఁడుభట్టుమూర్తియు
స్థిరమతివేంకటార్యుఁడును దేజమునీకొడఁగూర్చిరాపయిన్
దిరుపతివేంకటేశ్వరులు దేశముత్రిప్పిరి మూలద్రిప్పమి
ప్పురుసునఁ గాకవుల్ నడపు పద్ధతులన్ బడఁద్రోయ నెంచనే॥

అమంగళము శాంతించుఁగాక నిన్నుద్ధరించు వారిప్పటికినిగలరు. నీనిష్కళంక బిరుదమే నీకుండును గాని యీశాస్త్రాల చర్మాంకిత గార్దభ సదృశ బిరుదాంకితత్వము నీకెన్నటికిని గలుగదు.

సీ॥ చిత్రభారతిమురచించి మించినజరికొండ ధర్మండనుకొండనుండి
వసుచరిత్రము వ్రాసి నాసికెక్కిన రామరాజభూషణువాఙ్ఝరమ్ముఁగ్రమ్మి
మూడర్థములకావ్యమునొనర్చు నెల్లూరి రాఘవకవిచో ప్రవాదమునింపి
యపరపండిత రాయలౌ వేంకటాచార్యవాచాస్రవంతితో వచ్చికలసి
వఱలి తిరుపతివేంకటేశ్వరులగిరుల । మూలమునఁదీర్ఘరాజమైయొలిఁగడలి
కరిగెడిశతావధానదివ్యస్రవంతి । కేటిసంగాతము ప్పాడ యేటితోడ॥

లేఖకులు సంస్కృతమును గోరకున్నను మాయభిమానవిద్యయగుటచే నక్కడక్కడఁ గొన్నిసంస్కృతపద్యములఁ జెప్పినారము॥

ఇందుఁబృచ్ఛకులనక లేఖకులనుట కడు నుచితముగానున్నది. పాపము వీరు మొదటఁబృచ్ఛకులుగా నేర్పడినను బిదప "సందర్భంబను నసంగర్భపుఁ బద్యమువలన

లేఖకులుగా మాత్రముండఁదగిన వారైరికదా! అగుఁగాక వీరి సంస్కృత విద్యాభిమానము చవిఁజూతము.

శ్లో॥ కామాంబాసూరాంబే। నారాయణశాస్త్రి రామ చంద్రబుధౌ
మాతరపితరౌతుయయో। స్తౌ వేంకటరామగానుకృష్ణకవీ॥

ఈశ్లోకము రాజానురంజనములోనిది ఇందు వెంకటరామకవిగారి తల్లిదండ్రులు కామాంబా నారాయణశాస్త్రులును రామకృష్ణకవిగారి తల్లిదండ్రులు సూరాంబా రామచంద్రబుధులునునని తెలుపలసియున్నది కానియీయర్థము నబ్రవీత్తుపురాణపువైఖరి నవలంబించుపండితంమన్యులే చెప్పవలయునేకాని శాస్త్రిమర్యాదనెఱిఁగిన వారెవ్వరు నుజెప్పరు, వెంకటరామకవికి కామాంబాసూరాంబలిరువురును జననీజనకులనియును రెండవకవికి నారాయణశాస్త్రి రామచంద్రబుధులిరువురును జననీజనకులనియు శాస్త్రిజ్ఞులన్వయించుకొందురు, ఈ శ్లోకమును జెప్పిన వెంకటరామకవియు నీతని మేనత్తకొడుకగు రామకృష్ణకవియు గ్రంథాంతగద్యములలో నిన్నమొన్నటినుండి “ఉభయశాస్త్రి ప్రవీణ” యనివ్రాసికొనమొదలిడిరి, కాననిదియేశాస్త్రిముచేతనో సమన్వయించుకొందురుగాక. వ్యాసాభ్యుదయగద్యములో శాస్త్రిబిరుదును నామాంతమునఁదగిల్చినను నప్పటికీయుభయశాస్త్రి ప్రవీణత్వముతేకపోవుటచేఁగాఁబోలును నందీబిరుదము చేర్పఁబడలేదు. అది 1908లోనచ్చుపడినది, ఇది 1910లోనచ్చుపడినది, ఈలోపుననీయుభయశాస్త్రిప్రవీణత్వమార్జించి స్త్రీలయందుజనకత్వమును పురుషులయందుజననీత్వమును లగించునేర్పునలవఱుచుకొన్నారు ఇదిమున్నువిమర్శించిన మేనత్తమేనమామకొడుకుల కన్నను దుస్థితిలోనున్నది, చూచితిరా! యెంతయద్భుతముకన్పట్టుచున్నదో! కావుననిదియత్యద్భుత రాజానురంజన బిరుదమునందుఁగాక, ఈశ్లోకానంతరమున

“లిఖించువిజ్ఞాపన పత్రికయందియుసది రెండు సంవత్సరముల ప్రాయముగల ముదుటకవి”

అనునొకనూన్నతోక్తి పూరితమగువాక్యరత్నముకలదు. పైశ్లోకములోని యసంగతద్వంద్వమునలంకరించిన “కవీ” యనుసంస్కృతద్వివచనాంతమిందలి లిఖించులోనన్వయించవలెను ఇదియునునవకతనకన్నరగానున్నది, ఈభాష “అహంతావదీసభలోనేగేనచిత్కారణే నావంతయుజంకులేక కానిచిన్నద్యాని చెప్పఁగలను” అనువాక్య

మువలెనున్నది. ఇట్టివారింకనుగలరు గాని వారింత పెద్దవేషమువేసికొనలేదు. ఒకకవి "పసునైసవాబ్జాబు" అనిప్రయోగించె ఆగ్రంథమునకు నద్భుతబిరుసమునా త్రముకల ము వీరంతకన్ననుగొప్పవారుగాన వీరిగ్రంథమునకత్యద్భుత బిరుదముగూడవచ్చినది జో రా! అత్యద్భుతము, శ్రీవారొసంగినయీయత్యద్భుతపదమునకు "నద్భుతములేదనునర్థ ము"అత్యాదయః" అనువ్యాకరణ సంప్రదాయమునరాంగలదు కాననీబిరుదమిట్లే యుండుంగాక ఇక్కడికీపీఠికి సంస్కృతమొంతవఱకభిమానమో చాలవఱకుందేలినదికా ని యియ్యదిభ్రాంతివశమునం బడినపారపాటేమోయనుకొనువారికొఱకై మఱికొన్ని యసంగతములు చూపంబడుచున్నవి వ్యాసాభ్యుదయము 16వ పుటలో "రత్నాకర భామినులకు" అనికోమటిస్త్రీలనునర్థమునం బ్రయోగించియున్నారు, రత్నాకరశబ్ద మునకుం గోమటులనునర్థ మే శాస్త్రమువలనవచ్చునో! మాలలో 34వ పుటలో" "వందితబుధజనలోకం" అనియు 56లో "పిద్యావద్యా" ప్రజ్ఞాశూరా! "అనియుం బ్రయోగించియున్నారు, ఇందు "వందిత" యనునొనేదోవెఱ్ఱిత్రోవం ద్రొక్కనగు నుగాని యదియునునిల్వదు ఇంకవిద్యయుందవద్యుండా! యనిప్రభుపునుసంబోధించుట కేవలాజ్ఞానవిలసితము, ప్రజ్ఞాశూరా యనుటచేంగూడ వృథాప్రజ్ఞలుకొట్టువాడనునర్థ మే లాగువారించునో! కవులెటింగినట్లులేదు, వలసినచో "గేహేశూర గేహేనర్దిశబ్దార్థము లువిచారించుకొందురుగాక, లేదా! తామేయీమాలలో 15వ పుటలోంబ్రయోగించుకొ న్న "మాతరిశూరులకు" అనుశబ్దార్థము నేని దెలిసికొని యీప్రజ్ఞాశూరతయట్టిదియేయ గునోకాదోపరిశీలింతురుగాక అవురా! అవ్యక్తకవివర్ణనాపద్ధతులు! ఇట్టివనేకము లుగలవు, శాస్త్రజ్ఞానము ప్రయోగములలో నింతమాత్రమేకన్పట్టుచున్నను మాలలో 6వపుటలోంజూడుండు మిక్కిలిదీర్ఘముగా దొర్లాడుచున్నది"

శ్లో॥ ఆభాష్యాంతమనీతమత్రభవతో వీరేశ్వరాత్కర్క శే
తర్కే విశ్వపతేర పిప్రతిభయాన్యస్తంపదంకౌతుకాత్
ఆలంకారికశాస్త్రమప్యధిగతం నారాయణాత్కేవలం
దూరేతిష్ఠతుతత్తథాపి కవితా విద్యైవ హృద్యామమ॥

ఆ॥ "కృష్ణ! తనివిదీఱఁ గ్రీడించుచున్నావె? చాలుఁజాలు గజము చచ్చిపోయెఁ
బసులఁజంపు టేటిపౌరుష? మింక బా ర" న్నటంచు నన్న రహిం వచింప 20

ఆ॥ మెలియఁబెట్టితొండ మిలనూడిపడులాగు । కాలువేసిత్రొక్కి గళముమీఁదఁ
బ్రాణములనుదీసెఁబరిహాసమునకట్లు । దంతములనుబీకి దానవారి 21

ద్వార॥ కట్టా! యెంతయనర్థము? కువలయాపీడముపడియ నేమడిసె. కువలయాపీడమనగా? రాజుగారి విజయధ్వజము. అట్టిదే నిహతమైనతర్వాత భోజవంశమున కిఁక నెక్కడి క్షేమము?

వే— పాపము శమించుఁగాక. ఇదియొక్కటివిఫలమైనంతన యేమికానున్నది? అనేక ప్రతివిధానములు సిద్ధపఱచఁబడియున్నవి. వానిచే మహారాజు నిష్కంటకముగ రాజ్యమనుభవింపఁగలఁడు

కో— ఏమిటది కొంచెము చెప్పుము? అదివిని నాదుమదిగూడఁ గొంతయూరడిల్లెడి.

వే— ఐతేఁ జెప్పెదఁ గదలకవినుము. రాజుగారిదివఱకే యాలోచించిపెట్టియున్నవారు. ఏమంటే? "ఒకవేళఁ గువలయాపీడముగూడఁ బీడింపఁబడిన నపుడు మల్లయుద్ధమని యొకటిమొదలువెట్టి తద్దర్శనవ్యాజముచే నానా దేశ్యులగు వీరభటులఁ బిలుపింతము . అదిజూడవలెనన్నకౌతూహలమునను నేనుబిలుపించితినన్నగౌరవమునను స్వయముగాఁదమకుండినగర్వమునను రామకృష్ణు లందురాగలరు. ఆవచ్చినపుడు మల్లయుద్ధకౌశలముంగనుమిషచే వారిపనిఁబట్టింత" మని.— ఆరాజేంద్రుననుమతిని నే నితఃపూర్వమే సర్వముఁ సన్నద్ధపఱచితి.

సీ॥ రంగవాటి రహస్యరమ్యగర్తములతోమించ నేర్పాటుఁజేయించినాను
ద్వారసీమలలోనఁ దఱచుగానందందు నేదుముల్కులు వేయించినాను
గాపట్యమునఁ జాలఘనతఁజెందుభటాళి యుద్ధార్థమైసిద్ధముంచినాను
మహినినాకాశముఁ మద్దెలవాయించు నింద్రజాలికులఁబిల్పించినాను
భుజముఁజఱచుకొనుచుఁ బొగరునజెట్టీలు । ద్వారములవసింపఁ బంచినాను
నిందటికిని బైన బందుగులంగూడి । కంసనృపతియుండఁగాంచినాను 22

ద్వా—(సంతోషముతో) బాగు అహా కుటిలనీతిపండితా! బాగు! మంచికార్యమొనరించితివి.

తే॥ అధిపునాజ్ఞానుసారులై యరుగుచుంట । పరమధర్మముకదవె భూప్రజలకిద్ది
స్థిరయశోలాభమాహాత్మ్యసిద్ధిఁగనుట । వీరవరులకు మఱియొకవిధముకలదు 25

తే॥ కానఁ జూపుమునీరణకౌశలంబు । నేనునమ్మినఁగాని భూజానినమ్మఁ
డన్యథా మీకు నిచ్చటికరుగుదేర । సెలవుదొరుకదు పోపొమ్ము చిన్నికృష్ణ! 26

కృ॥ చ॥ చనదురణప్రశంస జయశాలురు వీరులు సైనవారితో
వనభువి రాజదండనలవర్తిలు గొల్లలమైనమాకు మీ
యనుమతిఁదాటియుం జనఁగ నంతకశక్యము గాన యుద్ధశి
క్షనుదయసేయుఁడయ్య తగుసాహితిగల్గఁగ దీనియందునన్ 27

చాణూ॥ మంచిదినడుముగట్టుడు

రామ॥ (అట్లుచేసి ఉభయులనుగూర్చి)

కం॥ ఇరువురికిన్ మీరిరువురు । గురువులరై విద్యఁగఱపఁ గోరితిమయ్యా
బిరబిర నేరిచి మాతులుఁ । బరితుష్టుంజేయుప్రజ్ఞ పాల్పడునటులన్ 28

చాణూ॥ మంచియోజనఁజేసితివి. ముష్టికా! నీ వీతనికిఁ బ్రథమశిక్ష యొనరింపుము నే నాతనికిఁ జేయుదును (ఇట్లొండొరులు చేతులు పట్టికొందురు)

రాము॥ ఆచార్యా!

కం॥ బాలురము మేము మఱియును । బేలలమున్ యుద్ధమున్న పేరెఱుఁగము సూ
ఇఁక నేమంటే
ఏలీల మీరు మెలఁగిన । నాలీలన్ మెలఁగుచుందు మలవడుదనుకన్ 29

ముష్టి॥ (తనలో హర్షముతో) ఆహా! ఏమి రాజుగారియదృష్టము! వీరిబుద్ధిబలము సుగడుఁ గొనియాడఁదగినది. రామకృష్ణులు ప్రతీకారకరణము నకశక్యులైనను "నీయుపాయమున సులభముగజయించవచ్చు,, నని యోజించి యటుల సంవిధానముం జేసినవాఁడాయె. మాభాగ్యాతిశయమునఁజేసికూడ యుద్ధప్రక్రియ బొత్తిగా గుర్తెఱుఁగని యీబాలురను బశువులుగాఁజేసి దైవముచేఁ గొ

నితేఁబడిరి. కావున వీరల నిరాయాసంబుగనే చేతులతో నల్లులవలెనలిఁ వేసి రాజుగారిముందుఁ గానుకంబెట్టగలను (ప్రకాశముగా) రామకృష్ణులారా! బాగుగా నాలోచించితిరి.

చా॥ కం॥ ఏయేయంగములఁ బ్రే। మేయేవిధిఁ జలచికొందుమిా మొదటును మిా
కాయావిధమునఁదప్పక ॥ చేయందగు నివియ యుష్టిశిక్షాక్రమముల్ 30

రామ॥ ఆచార్యాజ్ఞానుసారముప_ర్తితుము. (ఇట్లు ద్వంద్వయుద్ధ మనుకరింతురు)

(తెరలో)

తే॥ మూపునఁ మూపు ముష్టిచేముష్టితలను। నూరువుల చేతనూరువు లురమున నుర
మంఘ్రులనంఘ్రులంపలన ట్లితలను।భుజములఁ భుజములఁగొట్టఁబూనిరహహా!

ముష్టి॥ (తనలో) అబ్బా! పిల్లలై నను నతికఠోరములగు వీరియంగములనుండి యెంత లేసిదెబ్బలుతగులుచున్నవి. వజ్రప్రహారముకంటే నతిదుస్సహములై మిగుల మర్మములఁ భేదించుచున్నవికదా. అక్కటా! వీరరసవేగాతిశయమున నంగంబు లుప్పొంగినవై ప్రతిక్షణమును బ్రభావము పెచ్చుపెరుఁగ దుర్నిరీక్షణీయములై నిలుసల్లుచున్నవే.

చా॥ (తనలో)

సీ॥ పర్వతంబులపైకి బలవైరిబఱపినతీప్రమా వజ్రపుందెబ్బయొక్కొ-
సాగరంబుననుండు జాజ్వల్యమానమౌ బడబాగ్నిదృఢతరస్పర్శయొక్కొ-
యుదధిమధ్యమునుండి యుప్పొంగియే తెంచుత తాల్కాలకూటంపుఁదాడియొక్కొ-
ప్రళయ మేఘమునుండి పెళపెళారవముతోఁ బఱతెంచుదంభోళిపతనమొక్కొ-
యొక్కపర్యాయముదయించి యొప్పుమండు।ద్వాదశార్కులయాతపత్తైక్ష్ణ్యమొక్కొ-
కానిచోనీప్రహారంబుపైనఁబడిన। నవయవంబులునిర్వీర్యమగుటయెట్లు 32

కావుననింక మాకు జీవన్ముక్తి యుద్ధి:పరమముక్తియేకలుగునని నిర్వివాదముగా నిశ్చయింపవచ్చును. అట్లైనను యుద్ధమునుండియుసరిమింపము.

తే॥ అధిపునాజ్ఞానుసారులై యరుగుచుంట । పరమధర్మముకద వె భూప్రజలకిద్ది
స్థిరయశోలాభమాహాత్మ్యసిద్ధిఁగనుట । వీరవరులకు మఱియొకవిధముకలదు 25

తే॥ కానఁ జూపుమునీరణకౌశలంబు । నేనునమ్మినఁగాని భూజానినమ్మఁ
డన్యథా మీకు నిచ్చటికరుగుదేర । సెలవుదొరుకదు పోపొమ్మ చిన్నికృష్ణ! 26

కృ॥ చ॥ ఘనదురణప్రశంస జయశాలురు వీరులునైనవారితో
వనభువి రాజదండనలవర్తిలు గొల్లలమైనమాకు మీ
యనుమతిఁదాటియుం జనఁగ నంతకశక్యము గాన యుద్ధశి
క్షనుదయసేయుఁడయ్య తగుసాహితిగల్గఁగ దీనియందునన్ 27

చాణూ॥ మంచిదినడుముగట్టుడు

రామ॥ (అట్లుచేసి ఉభయులనుగూర్చి)

కం॥ ఇరువురికిన్ మీరిరువురు । గురువులరై విద్యఁగఱపఁ గోరితిమయ్యా
బిరబిర నేరిచి మాతులుఁ । బరితుష్టుంజేయు ప్రజ్ఞ పొల్పడునటులన్ 28

చాణూ॥ మంచియోజనఁజేసితివి. ముష్టికా ! నీ వీతనికిఁ బ్రథమశిక్ష యొనరింపుము నే నాతనికిఁ జేయుదును (ఇద్దఱొండొరులు చేతులు పట్టికొందురు)

రాము॥ ఆచార్యా !

కం॥ బాలురము మేము మఱియును । బేలలమున్ యుద్ధమన్న పేరెఱుఁగము నూ
ఇఁక నేమంటే

ఏలీల మీరు మెలఁగిన । నాలీలన్ మెలఁగుచుందు మలవడుదనుకన్ 29

ముష్టి॥ (తనలో హర్షముతో) ఆహా ! ఏమి రాజుగారియదృష్టము ! వీరిబుద్ధిబలము ను గడుఁ గొనియాడఁదగినది. రామకృష్ణులు ప్రతీకారకరణము నకశక్యులైన ను "నీయుపాయమున సులభముగజయించవచ్చు" నని యోజించి యటుల సం విధానముం జేసినవాఁడాయె. మాభాగ్యాతిశయమునఁజేసకూడ యుద్ధప్రక్రి య బొత్తిగా నుర్తెఱుఁగని యీబాలురును బశువులుగాఁజేసి దైవముచేఁ గొ

నితేఁబడిరి. కావున వీరల నిరాయాసంబుగనే చేతులతో నల్లులవలెనలిఁ జేసి రాజుగారిముందుఁ గానుకం బెట్టగలము (ప్రకాశముగా) రామకృష్ణులారా! బాగుగా నాలోచించితిరి.

చా॥ కం॥ ఏయేయంగములన్ మే । మేయేవిధిఁ జఱచికొందుమొ యెఱుఁగుము మీ
కాయావిధమునఁ దప్పక ॥ చేయందగు నివియ యుద్ధశిక్షాక్రమముల్ 30

రాము॥ ఆచార్యాజ్ఞానుసారము వర్తింతుము. (ఇట్లు ద్వంద్వయుద్ధ మనుకరింతురు)

(తెరలో)

తే॥ మూపునన్ మూపు ముష్టిచే ముష్టితలము । నూరువులచేత నూరువు లురమున నుర
మంఘ్రులనునంఘ్రులం బలన క్లైతలను। భుజములన్ భుజములఁ గొట్టఁబూనిరహహా!

ముష్టి॥ (తనలో) అబ్బా! పిల్లలైనను నతికఠోరములగు వీరియంగములనుండి యెంత లేసదెబ్బలు తగులుచున్నవి. వజ్రప్రహారముకంటె నతిదుస్సహములై మిగుల మర్మములన్ భేదించుచున్నవికదా. అక్కటా! వీరరసవేగాతిశయమున నంగంబు లుప్పొంగినవై ప్రతిక్షణమును బ్రభావము పెచ్చుపెఱుఁగ దుష్ప్రేక్షణీయములై నిలసిల్లుచున్నవే.

చా॥ (తనలో)

సీ॥ పర్వతంబులపైకి బలవైరిబఱపినతీవ్రమౌ వజ్రపుం దెబ్బయొక్కొ
సాగరంబుననుండు జాజ్వల్యమానమౌ బడబాగ్ని దృఢతరస్పర్శయొక్కొ
యుదధిమధ్యమునుండి యుప్పొంగియేతెంచుతత్కాలకూటంపుఁ దాడియొక్కొ
ప్రళయమేఘమునుండి పెళపెళారవముతోఁ బఱతెంచుదంభోళిపతనమొక్కొ
యొక్కపర్యాయముదయించియొప్పుచుండు। ద్వాదశార్కులయాతపతైక్ష్ణ్యమొక్కొ
కానిచో నీప్రహారంబులైనఁబడిన। నవయవంబులు నిర్వీర్యమగుటయెట్లు 32

కావుననింక మాకు జీవన్ముక్తి యుత్తది. పరమముక్తియే కలుగునని నిర్వివాదముగా నిశ్చయింపవచ్చును. అట్లైనను యుద్ధమునుండియుపరమింపము.

అంద్రదనముఖమునఁ బ్రణవవేదోత్పత్తియుఁ గాలేదు. అన్నియక్షరములలోపలఁ బ్రణవమున కత్యంతోత్కృష్టత్వమున్నమాట నిజమే. ప్రణవవేదమునకుఁ జతుర్వేదములకంటే నికృష్టత్వముఁ జెప్పుటకుఁ వలనుపడదు. ఉత్కృష్టత్వముఁ జెప్పుటకు నెచ్చటం ద్రష్టాంతములేదు. ఇదియునుంగాక యావేదమునను న్న సర్వవర్ణములు ప్రణవములనియో? లేక యుపక్రమణకాలమున నే ప్రణవోచ్చారణమనియో?- ఉపక్రమణకాలమున నే ప్రణవోచ్చారణమనిన ఋగ్యజుస్సామాథర్వణములకును నదియున్నదే. అన్నివర్ణములుం బ్రణవములేయని చెప్పుటకు బొత్తిగా వీలులేదు. ప్రతివేదమునకు నష్టకములనియుఁ నధ్యాయములనియుఁ బనసలనియుఁ బదములనియు నిర్ణయమున్నయది. అదేప్రకారము ప్రణవవేదమునకు నెన్నియష్టకములో? యెన్నిపన్నములో? యెన్నివాక్యములో? యెట్టినిర్ణయమో? చెప్పఁబడుఁగాక, గోడయుండినఁ జిత్తరువు గోడయే లేకయుండినఁ జిత్తరువు వ్రాయుటెట్లు సంభవించును? కావునఁ బ్రణవవేదవ్యవహారము లోకములో లేనేలేదు. బ్రాహ్మణులకు శ్లో॥ పాఠో హోమ శ్చాతిథీనాం సపర్యా తర్పణం బలిః ఏతే పంచమహాయజ్ఞా బ్రహ్మయజ్ఞాదినామకాః, అని పంచకృత్యములున్నయవి. అవ్విధముగనీయతఁడు స్వజాత్యర్హములగు కత్తులు సలుచుట తాళ్ళుతోలుచుట సొమ్ములు చేయుట పాత్రలమరుచుట కొయ్యలు చెక్కుట లోనుగాఁగల కూలిపనులకే పంచకృత్యములని సాంకేతికముఁ జేసెను. సర్వజనులును నావైధేయునివ్యపాకల్పనా జల్పితార్థములవిని యాసనములతో హసించుచున్నవారు "అయోమనోబుద్ధాతం" మొదలుకొని "కౌప్యస్వర్ణార్ఘ్యంవిధీయతే" వఱకుఁగల యాతఁడు ప్రమాణముగా గ్రహించిన వాక్యమునందును సకలదేవతలకుంబోలె సకలజనులకును గృహ సౌధ రథ స్వర్ణభూషాదినిర్మాణరూప నిజజీవనోపాధి వేతనవ్యాపారమే నిర్ణయింపఁబడియున్నయది. అదితెలియక వ్యధాప్రగల్భములు గొట్టెను. సృష్టిస్థితిలయకర్తలగు త్రిమూర్తులలో నొకఁడగు నీశ్వరునకు సద్యోజాతాదిపంచముఖములు గలవని శ్రుతులయందుఁ జెప్పఁబడియున్నది. అది విశ్వబ్రహ్మయందుఁ బంచముఖబ్రహ్మయుత్పత్తియనియు నాతని పంచముఖములయందుఁ బంచోపబ్రహ్మలయుత్పత్తియనియు నందుఁ బంచవేదములయుత్పత్తియనియు మార్చును, బొందింప నేరివశము, ఈశ్వరునివదనపంచకమున వేదోత్పత్తియైనట్లెచ్చటం గానుపించదు. సంఘన్యాసూనుఁడగు విశ్వబ్రహ్మకును బంచవక్త్రుఁడగు సదాశివునకును యత్కించిత్సంబంధముం గానుపించదు. లేమ సంబంధమున్నదనినఁ బితామహీగుహ్యలోమములకుం బితామహశ్మశ్రులోమములకుఁ యాదృశసంబంధమో తాదృశసంబంధ మనఁజనును.

చతుర్వర్ణమేళనాభావము.

"వ్యాసో నారాయణో హరిః" అను ప్రసిద్ధిచొప్పునఁ బూర్వము సాక్షాత్తుభగవంతుఁడగు నారాయణమూర్తి యపరావతారమగు బాదరాయణుఁడుమావంశ్యుల ప్రోలవిద్యాభ్యాస మొనరించెననియు నస్మత్తాళపత్రగ్రంథములపహరించెననియుఁ గూసెను. ఇది యెందేని వినంబడదు, పోనిండు గ్రంథాపహరణముఁ జేసెననియేయందము. అట్లుచేసినను నొక గ్రామమున నొకగృహమున సంభవించుఁగాని సర్వదేశములయందును సర్వగ్రామముల యందును సర్వగృహములయందును నొకటేపర్యాయము సంభవించుటెట్లు? సంభవించి నచోఁ గోర్టులెక్కికులాధిక్యమువడయఁ జూచెడితదీయులు గ్రామాధికారులనికటముననో మండలాధికారులనికటముననో? ఫిర్యాదు లేలజరుపరు? కావున సర్వథాతదీయులయంతికమున వేదాధ్యయనముగాని గ్రంథాపహారముగాని వ్యాసులుజేసియుండుట మిథ్యాజల్పనము; ఇదిగాక యాకృష్ణద్వైపాయనులు ఋగ్యజుస్సామాథర్వణములతో పాటు ప్రణవవేదప్రచారమును లోకమునఁ గలిగియుండ నది రద్దుపటిచెననియుఁ జతుర్వర్ణజనులకును నన్యోన్యము ప్రేమానుబంధములును గన్యాప్రదానములును శ్రాద్ధనిమంత్రణభోజనాదులును వర్తించుచుండఁ బరస్పరవైషమ్యముఁ గల్పించి స్త్రీయులగు బ్రాహ్మణుల హెచ్చుఁజేసెననియుఁ బ్రేలెను. కర్మచేతను నాచారముచేతను స్మృతిచేతను వ్యవహారముచేతను బృథక్త్వము స్పష్టమైయుండ నన్యోన్యమేళన మెట్లుసంభవింపఁ గలదు? ఏకులము వారి కాకులమునఁ గన్యాదానాదికార్యకరణము విహితముగాని యన్యకులమునఁ గానేరదు లోకముననిప్పటికిని నొకకులపుస్త్రీకిని మరియొకకులపుఁబురుషునకును గలిగినవారలనులోమవిలోమరూప సంకరజాతివారగుట ప్రసిద్ధమే, ఇదియునుంగాక వారియింట్ల పెండ్లిండ్లలోఁ బ్రత్యేకించి యిల్లంతటం బొయిలుపెట్టికొనుచుండుట ప్రత్యక్షము. అట్టిసంగతిలో భగవంతుఁడగుబాదరాయణునిచే మిత్రిభేదమెట్లుకల్పింపఁబడెనో చెప్పఁబడుగాక-ఏతత్ప్రపంచసృష్టిమొదలేతావత్పర్యంతము నేయుగమునఁగాని యేకాలమునఁగాని సర్వవర్ణములకుఁ మేళనము సంభవించియుండదు. మనుష్యులలో బ్రాహ్మక్షత్రియవైశ్యశూద్రులనిప్రసిద్ధవర్ణములకు భేదమనువర్తించుచున్నదిఁ అట్లే పశువులును గోమహిషఛాగశ్వాది భేదముచేత నేకములై చూపట్టును, ప్రత్యక్షప్రమాణదృష్టాంతవినిగమములు లేకయుండుటచే నీపూర్వోక్తులకు నెచ్చటను మేళనములేనేలేదు. పూర్వము మాజాతిలో స్వకీయయాజకత్వముండెననికదా యతఁడుచెప్పె? అట్లుపూర్వమున్నమాటయే నిజమైన భూసురవరుఁడైనగుండయాఖ్యునిచేతమగలనిపుడునిరోధింపఁబడుట యెట్లుసంభవించెను. ఈ తదుక్తవాక్యములవలనే యాధునికులచే నవీనముగఁ బ్రారంభింపఁబడినట్లును మామూలును భిన్నమైనయీయేర్పాటు కూడదనిగుండయ్యయడ్డగించినట్లును దోచెడిఁగాని పూర్వమున్నట్లు బోధపడదు.

సీ॥ రూపంబులేచాలుఁ జాపసాళిఁగలంచ గులుకులేటికి నేర్చుకొనిరో చెలులు?
మాటలేచాలు మన్మథవైరిఁ దలిరింపఁ బాటలేటికి నిట్లు పాడిరింక?
దరహాసములె చాలుఁ సురలనైన నలంప వాఁడిచూపు లవేల చేడియలకు?
వరయానములె చాలు బరమహంసల గెల్వ నటనంబులేల సంఘటితమయ్యెఁ?
బటుచమత్కారములె చాలుఁ బడఁతులకును, సూరిజనముల చిత్తముల్ చూఱఁగొనఁగ
శాస్త్రపాఠంబులేలకో చదివినారు, వీరలంచు బుధాళి భావించుచుండ 235

ఆ॥ నాట్యమాడి యలసి నాగయానలు పైడి, పళ్లెరముల దీపపంక్తులునిచి
మానితస్వరముల మంగళారతులిచ్చి, రాదిదేవునకుఁ బ్రమోదమెసఁగ 236

వ॥ అంత 237

సీ॥ శుకచంచువాక్రాంతసౌఁకని వృద్ధ్యాక మధుపంబు చూడని మల్లెగుత్తి
పటుభుజంబంగా క్రాంతిఁబడయని గేదంగి పికముపల్లవటని పిన్నచిగురు
పలుకిరాయఁచఁ ద్రొక్కని తమ్మిపూరెమ్మ తళుతళుక్కని పోనితొలిమెఱుంగు
వనగాలిసోఁకుదాకని కప్పురపుఁదీవి ప్రాణముల్ జెందిన పసిడిబొమ్మ
హరునెదుఱుఁబోని రతిమనోహరుని మాని, వలపుగమికాని పనిఁబూని యళుకలేని
తియ్యనికడాని యొరులకుఁ దల్పరాని, పనులసుల్తాని పైడంత పాపసాని 238

ఉ॥ ఈలెల మేటికాంతికిఁ కనెవ్వరుసాటనవొప్పుచుండు న
ప్పాటలగంధి మేనిజిగిపయ్యెఁటలోపల దాఁగి లింతమూ
తాటల గబ్బిచన్గవఁ ఏయొయారము పల్లవకోటికెల్ల నా
రాటము జేయ నప్సరవరంబున నుండు మెఱుంగుచాడ్పునన్ 239

కం॥ పేర్మిని గాఢహృదయో। దీర్ణములగు తెఱవచూపు లివి మదనునియా
కర్ణాంతసహజకంబులె। వర్ణింపం గాకయున్న వాఁడిమి గలదే 240

కం॥ మదనుండు పేరినీనిని। మదవతినిం గుటిలయొనర్చి మార్గణసమితిన్
బొదవిన శిథిలపరస్పర। హృదయత నొప్పారియుండి రెంతయు వగలన్ 241

కం॥ తమి నిల్పలేక యిద్దఱు। తముఁ దామే భ్రమసి కవియుతటి నేకాంతా
శ్రమమున నిట్టను వికచ। త్కమలాయతనేత్ర మిగులఁ గామాతురయై 242

కం॥ ప్రాణేశ నా శరీరము. ప్రాణము మానసము ధనము భావనము గనన్
బాణిగ్రహణంబగుని। కాణాచిగవచ్చెదను సుఖంబగు నాకున్ 243

కం॥ అనినం జేర్చెడిట్లను । వనజేక్షణ ! నన్నుఁగూడివచ్చెదవేనిన్
గొనిపోయెద నేఁగడుతేజి । జనకుండిన వత్తు నిత్యాశయునంబునకున్ 244

వ॥ ఇట్లువ్వారాంగనవాదంబడిచి రాజసభాంతరంబునం బ్రవర్తింపుచుండ నల్లుభూపాలుండు సాగరస్నానంబుసేయంగోరి మంత్రిపురోహిత సామంతచతురంగసమేతుండై శుద్ధాంతకాంతాజనంబునుం దానును దత్తీరంబునఁ బటకుటీరంబులునిర్మించిమహాపర్వంబుల స్నానాదికృత్యంబులందీర్చి నిరంతరాభంగతరంగ సంఘృష్ట గగనాంగణంబగు నా లవణార్ణవంబుఁ జూచుచుం గొన్నిదినంబులుండ నచ్చోట దొడ్డనాయుని పేర నాయునిపల్లెయు శీలాంబిక పేరఁ జీరాలయుఁ జేర్నిని పేరఁ జేరాలయు ననం గొన్ని జనపదంబులఁజెయ్యెఁ దదనంతరంబ 245

కం॥ పాటించి త్రయస్త్రింశ । త్కోటిసురల్ గుములుగూడికొని సేవింపన్
హాటకగిరిచాపుండగు । కోటీశుం డెల్లమందకొండ వసింపన్ 246

కం॥ ఆకొండకరిగి పురహరు । నాకాంక్షభజించి సద్విజాళికి భూసా
సీకంబు లమితధనములు । జేకొద్దియొసంగి సంతసించుచుఁ జనియెన్ 247

మ॥ చనిపల్నాఁడ్విషయంబుఁ గన్గొనెడివాంఛం గూఢపాన్నిమ్నగా
భినవోత్తుంగతరంగభంగస్పృశతాభిన్నానిలోత్ఫుల్లపా
వనకాంతారలతాకుసుంగముల నావాసంబుగాసైన్యమున్
మనుజాధీశుఁడు మంత్రులున్ విడిసిరాత్మ శ్రాంతులుందీరఁగన్ 248

చం॥ ముదమున నల్లుభూరమణముఖ్యుఁడు నిచ్చలు పూజసేయు నా
సదమలదేవతార్చనము సాధుజనంబులు మాధవీలతా
సదనమునందు డించిరి ప్రసన్నముఖంబునఁ జెన్నరాయఁడున్
గదలకనిల్చె నచ్చటనె గట్టిరికోవెల సత్వరంబునన్ 249

కం॥ గంగాధరుఁ డటఁబూర్వము । నం గేశవుఁడుండు టెఱిఁగి నాకధునిం జే
రం గూడఁబంచెఁ దనతల. గంగన్ విమలాంతరంగ గాఢతరంగన్ 250

కం॥ అదికారణంబుగా స . మ్మదమున నన్నాగులేటిమడుఁగునకుం జే
రాదవి జనంబులకును శ . ర్మదమై యిల గంగదారిమడుఁగునఁ బరఁగెన్ 251

కం॥ వాసంతీవల్లీ సద . నాసన్నధరాతలమున నమరినకతనన్
వాసింజెందెఁబురంబీ. చాసన్ గురిజాలనాఁగఁ జాటిలిసిరులన్ 252

కం॥ అతిముక్తలతాజాలావృతమగుపాదరింటఁ జెన్నుఁ డిందఱతో సం
తతముం గాపురముండుటఁ గుతకేశ్వరుఁ డధివసించెఁ గోర్కి దలిర్పన్ 253

మ॥ గగనోత్తుంగపతాకజాలములు రంగద్రత్నసౌధాళి ప
న్నగభుక్ప్రస్తరతోరణంబులు సువర్ణద్వారముల్ మౌక్తిక
స్థగితోత్తానవితానముల్ పరిమళద్రవ్యాపణంబుల్ ప్రవా
ళగవాక్షంబులు రాజమార్గములు నీలస్తంభ గేహావళుల్ 254

చం॥ పలుమరు రాజవీథుల నపారమృగీమద చంద్రసార స
మ్మిళితజలంబులం జిలికి మెచ్చులముత్తెపురంగవల్లికల్
వెలయ సుగంధబంధురపవిత్రదశాంగపు ధూపధూమముల్
[illegible] సంగొనంగఁ జనుదెంతురు నాకపురంధ్రు లెప్పుడున్ 255

కం॥ ఆపుర మపవర్గములకు । దాపురమని శ్వశురగృహముదాపని యచటన్
గాపురముఁ జేసెఁ నలమా । చాపురముం బోక నలుగుజగతీశుఁడొగిన్ 256

కం॥ ప్రాకారమంటపాట్టవ । శీకద్వారాంతరాళ లీలాసదన
వ్యాకోచకమలదీర్ఘిక । లాకాంక్షరచించె హరికి నధిపతినేడ్కన్ 257

కం॥ ఆగురిజాల భవాళికి । వాగురిజాలమయి పుడమివరలుటచేఁ ద
న్నాగరులు యమభటులచే । నాఁగరుచెన్నునకు భక్తులైన కతమునన్ 258

కం॥ ఆరాజధానినల్లుధ । రాజాని నిరంతరాభిరంజన మెసఁగం
గా రామభూమిపతిగతి । గారామలరారఁ గొంతకాలంబేలెన్ 259

సీ॥ జడతావిశేషంబు పడతులనడలందుఁ గుటిలత లింతులకుంతలములఁ
జంచలం బతివలచారులోచనములఁ గుతిలేమి యువతులమధ్యసీమఁ
గఠినత కలహంసగమనలకుచములఁ బెనుగర్వ మున్నులఃఱుఁదులందు
నైల్యంబు పద్మాననల చూచుకములందుఁ బెనుకునల్ మదనుని పనులయందుఁ
గాని యితరస్థలంబులఁ గలుగకుండ । నఖిలసంపత్ప్రధానజన్మాలయంబు
ధాత్రి గురిజాల తనరాజధాని గాఁగ । బ్రజలఁ బాలించె నల్లుభూపాలకుండు 260

వ॥ ఇట్లు రాజ్యంబుఁ బాలింపుచున్నంత

కం॥ తెప్పలనాయుఁడనంగా । నొప్పుసమగ్రప్రతాపుఁ డురుబలుఁడని రా
జెప్పుడుమన్నించును బె[illegible]ఁ । గప్పినకులమేల బలముగలిగినఁ జాలున్ 261

తే॥ ఆ దివాకీర్తి కులజునియగ్రమహిషి । ధర్మగుణసీమ పతిదేవతాలలామ
యఖిలకల్యాణగుణధామ యఘువిరామ । దళితదుష్కర్మకామ మాతంగభామ 262

కం॥ చేడియ యుతుదులిర్యై పతిఁ । జూడకమూణ్ణాళ్లు నొందుచో సిబ్బితిచేఁ
దోమగవసించి నాల్గవ । నాఁడుదకములాడి కోరె నాథునిజూడన్ 263

కం॥ ఆతటి బ్రహ్మోనాయుం । డేతేరఁగ దైవఘటనమిదియని సంతో
షాతిశయంబున జేతః । ప్రీతిమెయింజూచె సుందరీమణి తొలుతన్ 264

వ॥ తదనంతరంబ 265

కం॥ తొల్లిఁటినలెఁ బతితో న । పల్లవమృదుపాణి పంచబాణాగమ ధ
ర్మోల్లాసమొప్ప రతులన్ । గొల్లఁగనోలాడెఁదనదుకోరిఁ దీరన్ 266

కం॥ అనాతి దోహృదంబున్ । బూని సులగ్నమునఁ గేంద్రమున గురుఁడుండన్
సూనునిగనెఁ బ్రాగ్దిక్సతి । భానునిగనుపగిది నెల్లబాంధవు లలరన్ 267

కం॥ కన్న సుతుఁ బెన్నిధానముఁ . గన్న దరిద్రవతిపోలెఁ గనుఁగొని యిఁక నా
కన్న సుభాగ్యలుతేరని . కన్నమనీఁడ నెడు పేరుఁ గావించె దయన్ 268

కం॥ సూనుఁడు బాలమృగాంకస . మానుఁడు దినదినవివర్ధమానుండై స
న్మానంబునఁబూజింపఁగ . మానసమున సంతసించె మానిని మిగులన్ 269

కం॥ కన్న మమతాదిగుణముల . కన్నవిశేషంబుగాఁగఁ గరమొప్పినఁ గ్రేఁ
గన్నులఁజూచెన్ నాయుఁడు . కన్నమనీనిన్ విఘాతకర్మజ్ఞానిన్ 270

కం॥ ఆవీరుండును నాయుని . భావించుం దనగుమదిని బద్మాక్షునిగాఁ
బావని రామునిగొల్చిన . భావంబున నహరహంబు భక్తిస్ఫురణన్ 271

ఆ॥ అజునికక్షమాల హరికినివనమాల, హరునికంఠమాల యాదిశక్తి
బూనుపుష్పమాల గాని మాలఁడుగాఁడు. మాలఁడనుచు బుద్ధిమాలనేల 272

ఉ॥ నాయునినిశ్చలాక్ష నెఱనమ్మినకన్నమనేని బాహుసం
డాయతశక్తిమై సరిభయంబుదొలంగి జగంబునల్గుభూ
నాయకుఁడేలుచుండెడిదినంబులుకొన్నిచనంగ మైలమా
తోయజనేత్రి కిద్దఱుసుతుల్ జనియించిరి వీరవిక్రముల్ 273

చ॥ కలికిమిటారి కస్తురిమెకంబు విలాసపుఁదీవి జాళువా
గళుకులమేడ చెంగలువకైదువ చక్కనిముద్దుగుమ్మ ని
చ్చలపుమెఱుంగుఁదీగె విరిసంపఁగిమానులమంచి యెంచఁగా
నలవియెయీతలోదరియొయారమయారె శరీరసుష్ఠుతల్? 46

మ॥ కురులల్లార్చ వరాళివిభ్రమము గన్గొన్నంత సారంగవై
ఖరి మోమెత్తినరాజమండలపరిష్కారంబు మాటాడినన్
సరసామోదవసంతసంగతవిలాసస్ఫూర్తియున్ మించు నే
కరణిం గీర్తనసేయుశక్య మనురాగప్రౌఢి నీతొయ్యలిన్? 47

క॥ తారలు నఖములు తటిదన। తారలు నెమ్మేనికళలు దర్పకుజాళ్వా
ఘంటలు జంఘులు తొగజిగి। ధారలు కన్గొనలు పంచదారలు పలుకుల్ 46

చ॥ నగుమొగమంద మెంచుటకు నల్వయుఁ జిల్వయుఁ జాలరన్నచో
మగువవిలాసముం బొగడ మాతరమా పెరమాటలేల పెం
జిగిదళుకొత్త జాజివిరి చెంద్లహసించును దీనిగుబ్బచ
న్నిగి తనుపొంకముం బొమలబింకము సుంకముఁ దీయుకుందు నే? 49

తే॥ వలపుఁగులికెడుకపురంపుఁబలుకు పలుకు। కంబుసంపదకన్న వెగ్గళము గళము
యువజనులచూపు మెకముల గురులు కురులు। సవతుమతిలేదు సతికైన జగతిజగతి

మ॥ కురులా? తేఁటులు కన్నులా? కలువరేకుల్ మాటలా? కండచ
క్కెర లా తేటలుచాయలా? యలరుఁదీగెల్ చన్నులా? కన్నెకి
న్నరకాయల్ కలనైననిట్టివగ లెం దేకంటిమే? వింటిమే?
పురుడింపన్ మఱిదీనిఁ బోలఁగలరే పూఁబోఁడులేవీరులన్? 51

క॥ ఆటా పాటా చూపుల। నాట్యా నీటా కనాననాఁ దగు నేమై
తేటా మాటా దీనికి। దీటా కోటానకోట్లు దివిజవధూటుల్? 52

చ॥ ముదమున శయ్యకుం దిగిచి ముద్దుల సుద్దుల గారవింపఁగా
గుదిగొను ప్రేమ మైనొఱగి కొమ్మనికమ్మనివీడె మిచ్చుచున్
మృదుమధురాధరం బొసఁగి మిక్కిలిఁ జెక్కిలిగీటి నవ్వ నీ
ముదితను గౌఁగిటం దివియుముచ్చట యెప్పటనైనఁ గల్గునే? 53

వ॥ అని కనుపట్టుగొని వర్ణింపుచు 54

చం॥ తనదువిలాసహాసములఁ దాలిమిదూలఁగ రాగసాగరం
బునఁబలుమాఱు మారుదిసమున్నుచుఁ దేలుచు నిచ్చ మెచ్చఁగా
మునుకొనువారితో భువనమోహిని యాకుహనావియచ్చరాం
గన పలికెన్ బికస్వరవికస్వరభాస్వరసుస్వరంబుగన్ 55

కం॥ "సవతులు దిత్యదితివిలా । సవతులు మఱి వారికాత్మసంభవులగు మీ
సవతులమర్త్యులు వారికి । సవతులునన్ మీరు మీకుసవసవలేలా? 56

చం॥ అమరులుమీరు తృప్తిఁగనునట్లుగ నందఱికేనువిందుగా
నమృతముఁబంచిపెట్టెద మహామహులార! మదీయవాక్యముల్
ప్రమదమునంగ్రహించి యటఁ బఙ్క్తులుసాఁగివసింపుఁ డంచిత
క్రమమమునననంచు నెంచఁగల్కైతవలీలలచే నటించుచున్ 57

కం॥ ఇంపై వీణారవముల! సొంపై వాసంతికాప్రసూనరజము సం
ధింపుచుఁ దగమీర గుభా । ళింపుచు ఘుమ్మనుచుఁ గుప్పళింపఁగఁ బలికెన్ 58

వ॥ఇవ్విధంబున 59

ఆ॥ చిలువచెలువ గెలువ నలున గుజడయు బి । త్తిరపుమెఱపు నెఱపునొఱపుఁజూపు
లనయమినయమెనయ ననయమై చిలుకల । కొలికికలికికులికిపలికెనంత 60

కం॥ ఆసారసదళలోచన । కాసాగతరంగచలితకల్హార మరం
దాసారమధురవాక్య వి । లాసారవముల నిజాత్మలన్ భ్రమగొల్పన్ 61

వ॥ అత్తఱిం జిత్తజవికారోన్మత్తులై దైత్యులు బిత్తరిపలుకును త్తరంబులువినిత
త్తరింపుచు నిట్లనిరి. 62

సీ॥ ఘనవిభవోస్తు నీకలికివేనలికిఁజూపులకు సన్మార్గవిభూతిరస్తు
ఫలసిద్ధిరస్తు నీపగటుమోవికి ముఖంబునకుఁ గళాకరస్ఫూర్తిరస్తు
నిస్తులారిజయోస్తు నీకుచంబులకు మధ్యమున కనంతసామ్రాజ్యమస్తు
విపులోచ్ఛ్రయోస్తు నీపిఱుసత్కటికి నూరులకు మహారంభోజ్జ్వలత్వమస్తు
సారరుచిశాలితాస్తు నీజంఘలకును । బదములకు నిందిరావాసభద్రమస్తు
మిగులఁ గల్యాణహేమసమృద్ధిరస్తు । మించు నీ మేనిపొడిమి కించుఁబోఁడి 63

తే॥ నీదులావణ్యమధురిమ నేత్రములను। దావకీనవచస్సుధాధార చెవులఁ
దనివినొందింప నిత్తఱిఁ దదనుభవము । చాలదే మఱిఁ యమృతంబుచవుల కెలమి

చం॥ గగగరికల్వహించివెలుఁగన్ నిను ముత్తెముగా గణింపుచోఁ
దరళతదోఁచెఁ జూపులవిధంబుఁగనుంగొనినన్ విలోలతల్
మెఱసెను జంచలాతిశయమే నెఱపెన్ నిలువెల్లజూడఁ నీ
వెరవున నీవునుం జపలవృత్తివిగావుగదా? తలోదరీ 65

చం॥ కచములనెల్లఁజక్రగతి కన్బొమలంగుటిలప్రవృత్తి బల్
కుచములనిష్ఠురప్రకృతి గొంటరిచూపులవాఁడి మోవియం
దచలితరాగయుక్తి దెలియంబడె నైననుమీననేత్ర! నీ
యుచితవచోనురక్తిఁ జెవియొగ్గితి మింకిట మాటలేటికిన్! 66

సీ॥ తొలుతఁజూచినచూపు తుదముట్టకొనసాఁగు మనసునిల్పుటయెల్ల మమతకెక్కుఁ
గావలెనన్న సంకల్పంబుచేకూఱు సొలయుంచు నెదుఱుచూచుట ఫలించు
నటమీఁదఁ దనకార్యమపనయింపఁగనగు ననుకరించినజిహ్వ యరుచిసడలుఁ
ద్రిజగంబెఱుంగఁగోరినకోర్కెలీడేరు భ్రమదీర సౌఖ్యానుభవముఁజెందుఁ
బారవశ్యపువడయెల్లఁ దేఱుఁ దునను జిత్తజాతమనోరథసిద్ధిగలుగు
నుజ్వలస్థితముఖరుచియుక్తిగాఁగ సత్కళాధర! సుధనీవొసంగితేని 67

కం॥ అవుఁగానీ మాటలకే మవుఁగా దనలేము లేను! యతనూత్సవహే
తువుగాఁగ నట్టివే సే తువుగాక నీకేమి తలఁపుపుదువుగా లీలన్ 68

కం॥ వేరమ్ము సుధయొసఁగ నీ వేరమ్ము భవన్మృదూక్తివిలసన మంగీ
కారమ్ము నాకునని యావి కారమ్మ నసురలు తప్పికారమెపూనన్ 69

తే॥ అమృతకలశంబుదంభనారాయణగొన నరుణతత్కరకాంతి సాయంతనంబు
పార్శ్వయుగమునఁదోఁచు రేఁబాలువోలెఁ బంక్తిసాఁగిరి దనుజసుపర్వు లపుడు 70

మ॥ గగనద్వీపవతీశుభ్రచ్ఛటకుఁ దగ్గ్రక్కొన్న తీదీపుచేఁ
దగవాటిల్లువ్యథాతిరేకమున భూత్కారంబు గావించు జి
హ్మగభూవల్లభుకోఱలన్ నిగుడు ధూమజ్యోతులో నాఁగఁ జా
లుగఁగూర్చున్న నిశాచరామరులనాలోకించి యుంచద్గతిన్ 71

సీ॥ ఆకొంటిరికదయ్య యఖిలదిక్పతులార! యలసితిరికదయ్య యమరులార!
యాయాసపడితిరి యాదిత్యవరులార! యనుఱుసుఱైతిరి వసువులార!
కడుబడలితిరయ్య గంధర్వపతులార! ప్రొద్దుపోయెగదయ్య రుద్రులార!

తిపవాయెనయ్య విద్యాధరోత్తములార! శ్రమను జెందితిరి నాసత్యులార!
యింపుమీరఁగ విందారగింపుఁడనుచు॥ మాటిమాటికివారలమనవివినుచు
నొస్సిగంబుగఁ జేతులుద్రిప్పికొనుచు। వేడ్క సుధఁబంచిపెట్టె నావిధముఁగనుచు ౭౯

కం॥ ఆహుతిభుక్సంఘపంక్తిని। రాహుతిశేషిరుఁడు దనుజరాజనఁదగు నా
రాహువు నత్తతి సుధకై। బాహువుతగఁజాచి కపటపద్ధతిగొనియెన్ 73

ఉ॥ చిత్రముగొంపఁ దత్కపటశీలునిగన్గొని కిన్కతోసహా
రాత్రిపులంతరక్కసుఁడు రక్కసుఁడీతఁడనన్ పదున్నను
ద్ధాత్రులమాటలోను వెలిగా బలిగానిడె భూమికిన్ పరు
చ్ఛాత్రవుమస్తకంబు దనుజప్రకరారి కరాసిధారలన్

కం॥ చండాడంబరమునఁదాఁ। జెండాడెనురాహుశిరముఁ జెండాడి మహో
ద్దండగతి నిశితధారా। దండగతిన్ జక్ర మరులసంపదఁగదంకన్ 7

వ॥ ఇత్తెఱంగున నుత్తుంగరథాంగ ధారల పిదారింపంబడియుఁ బుడమింబడక సుధా
సంపర్కవిశేషంబునం బుటంబెగయుచుఁ దదీయశిరంబునుం గళేబరంబును వికృతాకా
రంబుల ఘోరంబుగా హాహారవంబులు గావింప నిలింపపరంపరాతనుకంపసంపాదనద
క్షనిరీక్షణంబుల నిఖిలకక్షోద్యక్షులు వీక్షించి దాక్షిణ్యంబు లుపేక్షించి తాలిమి శిక్షిం
చి యక్షీణావర్షరక్షణపక్షంబుపలక్షించి యాత్మకుక్షింభరపరాయణాలకుఁ దోడుగా
నీమాయలాడి యొండుంతినచ్చె? నెన్ని నేర్పులువాప్రచ్చె? నేమిక్రైలాటముఁదెచ్చె?
నెంతమోసపుచ్చెఁ? బాలుఁ బదివేలువచ్చెనని మెచ్చనూర్చ్చువారును వారిధిమథనాయా
సనుధాసాగరంబునకు నిరాయాసనంప్రాప్త నిజమధురాధర సుధారసంబునకు నోచ
కుండం దొలంగించి కంటికింజెడినరేపుణంజేసిన యీ శాంబరీమిబాధరీభూమికను నిచ్చ
లు మెచ్చవలదా? యనువారును. వారకతెల్పు నాప్తులహితాలాపంబులదిమి మం
త్రులనీతివాక్యంబుకలిమి దివిజులయెడమాత్సర్యంబులంజిదిమిబుద్ధిఁ బ్రాపించినసుదిమి
గడపటముసమనముతైన యీదనుజాధములననవలెఁగాక నెవ్వరేమిసేయుదురనువా
ను. వారువీరనకకూడఁ గోర్కెల్లఁగూడివచ్చి మందరంబుఁదెచ్చి పారిపారి సముద్రంబు
ద్రచ్చి చేఁజొచ్చిన యమృతంబు గచ్చులాడికి మెచ్చిమారిఁబుచ్చి వియచ్చరులకు నొ
గిరంబిచ్చి తమ్ముఁగట్టఁద్రొళ్లుతామేతెచ్చికొనిరనువారును. నమృతంబుపైనాశమరలం
ద్రిప్పుచు దెబ్బలకలరీతి రొప్పుచు నొండొరులకు దప్పుచు నికమంతాడంబులు బంద

వ॥ అప్పుడు సింహగమనవిలాసమునం జను దెంచి కోదండంబు హస్తదండంబునం

...మదుప్పటంబు వలెవాటుగనొప్ప హాసన్ముఖాబ్జుండై
నారిగోలసవరించి తటాలునం ద్రుంచె నాధను
...ండు గోపయోషావతభుజంగుడు మోచితసంగుడుం గృపా
...ండు దృప్తదర్పభరభంజనమంత్రము మత్స్యయంత్రముం 77

...న దుందుభుల్ మొరసెం బుష్పమయంబగువర్ష మంతటం
...న వెల్లిగాం గురిసె శోభనసౌరభరాజమానమై
...వన ద్వీచి సముదార సుశీర సమీరపోతముల్
...ణ సన్నుతించెనపు డుర్వీజనాళి తదీయశౌర్యముల్ 78

...ఖారంజనార్ధ వేధఃక్లృప్త కోమలాంజనమయ గుళికలనంగ
...రోజరధాంగపుంగవ సముత్కుంచిత ఘన గరుత్కోటియనంగ
...ప్రయోప్రోక్త తరుణాబ్జ తల్లజ పల్లవాక్షేపణార్భటికయనంగ
...త్కృతానంగచారుమోహనశక్తి పరిణతయును కంఠపాశమనంగ
కువలయలోలభృంగములు తాళి! వృంతపవనచలోత్తరీయాంత మంత్రి
...రవములు హస్తసంగ్రథితమాల! చెలగ నేతెంచె లలనామణి చెలులతోడ 79

...రీతరుణి నక్షత్రమాలికచేత శీతమయూఖుం గైసేసినట్లు
...ందురతరంగంబుచే నాపగాధీశున కౌకవన్నెం దెచ్చినట్లు
...సంపద లతాంతమంజరిచే ధరిత్రీజమాళి నలంకరించినట్లు
...త్నమయలక్ష్మి భానుచ్ఛవిచ్ఛట నుదయాద్రి కౌకతీవి యొసంగినట్లు
...వతీయౌవనమాలి కంఠ! భాగమలరించె మహితానురాగమొప్ప
...దనగణ గురుతరాలోకములకు! భ్రామకంబగు నమ్మణిదామకమున 80

...నర్చి...క్రసపుంజన్ములచెన్నుం బిఱుందుపొందుం గా
...ముం జూచి కొ...నిన ట్లఖిలావనిరేలురితి మి
...దినభంగి నొంచుకుతుం డంద నమందతరాతినిర్మలా
...సముషేన్నకూ...కుకంజన వామను ...తక్షత... 81

వ॥ అంతటఁ బరమానందభరిత నిజస్వాంతుండగు బృహత్సేన మహీకాంతుఁడు మహామౌహూర్తికశ్రావిత తాత్కాలిక వివాహముహూర్తుండై తన్ముహూర్తరోహిణవర్గంబుచే కృష్ణున కెఱింగించి పుత్రసహితుండై నిజమందిరంబునకుం తః. కృష్ణుఁడును సకలజనజేగీయమానుండై నిజశిబిరంబుఁ బ్రవేశించి నిజామాత్యునకు బ్రాహ్మణసమారాధన ప్రయత్నంబుఁ గావింప నియోగించి పురోహితప్రేరణంబున మంగళస్నాన సన్నద్ధుండయ్యె నప్పుడు.

సీ॥ అంగసంభవుఁడు చన్నొంగరంబులచుట్టునిడు జాలెలన సరుల్ ముడివడంగఁ
గటకతాళ కుచోరునటనమెచ్చినలీల వెడఁదవేనలి పుష్పవృష్టిగురియ
వడవడమను కౌనుజడుపుఁదీర్చెడు భంగి మొలనూలిచిఱుగంట లలరిపలుక
సూర్పతావికిఁజొక్కి యొరఁగు తేంట్లనఁగ ముంగురులు చెమ్మటనొనల్ గూడనర్గ
నమర శిరసంటె నొక్క ప్రాయశ్శిరోజ, యొకత శైర్యాన గంధామలకము
గించిడనలగ్నయొకతె యర్పించె జలక, మొక్క యుష్ణోదకంబుతళ్కొత్తె

తే॥ జిలుఁగుమడుగులు సిరిగంధమలరుదండ, లారపుమానికములసొమ్ము లొసఁగి
ఫలకతలమున మృగమదతిలక మలర, నెద్ది ముందరనిడెనిల్వుటద్ద మొకతె

౧ శా॥ భ్రూరేఖోజ్జ్వలనాసికాపుటముతోఁ బొంకంపుకస్తూరిబొ
ట్టారూఢిం జవరాండ్రఁ గుమ్మ మదనుండార్జించు మేల్బంతిపో
లై రాజిల్లఁగ నప్పు దైత్యమథనుం డద్దంబులోఁ గాంచి యా
సైరంధ్రీమణి ప్రేలికిచ్చె మణి విస్ఫారోర్మికారాజముల్

వ॥ ఇవ్విధంబున నంబుడరీకనయనుం డలంకృతుండై నీరాజనంబవధరించి న నయనానందసంపాదియగు నొక్క వేదికఁ గని మేరుశిఖరిశిఖర శాసనంబగు కనంబునధిష్టించి తత్కాలోచితవిధినుండె నప్పుడు ౪౭

సీ॥ ఒగిఁ దేనెతోనలిడ నొజ్జలకిడిదర్భపీఠంబులని చంకఁబెట్టువారు
వరుస మండెంగలువడ్డింప జపతిత్రిమడతలోయని విప్పఁగఁడఁగువారు
వడలువెట్టిన ప్రేలనిడి యొంటిలేసిజందేలబిళ్ళలటంచుఁ ద్రిప్పువారు
పోశపేరులొసంగఁ బొంకపుఁజపమాత్రవలయంబులని మెడ వైచువారు
నగుచుహరిశోభనముఁజూడవరుగుడెంచు, మునివరులయొద్దివేచేలముగుదశిష్యు
లుజ్జ్వలుభుజించిరి చతుర్విధాన్నములను, వేడ్కలుప్పొంగ వెన్నునివిడిదిలో